261) మాళవిగౌళ/మాయామాళవ గౌళ

ప॥ నారాయణ నీ నామ మహిమలకు। గోరబోవుటకు గొడ్డలి దగునా॥

చ॥ హరి యని నొడిగిన నణగెటి పాపము। సిరులనేను నుతిసేయగ గలనా।
పరగిన పిచ్చుకపై బ్రహ్మాస్త్రము। దొరకొని వూరకె వెల యిడినట్లు॥

చ॥ అచ్చుతయనగా నందెటి సంపద। యిచ్చల నెంచిన నిలగలవా।
కొచ్చికొచ్చి యొక కొండంత కనకము। వెచ్చపు బోకకు వెల యిడినట్లు॥

చ॥ యెదుటనె శ్రీవేంకటేశ్వర యనగా। బొదొగెటి తపముల పుణ్యము గలదా।
కదిసి సముద్రము గడచి వోడలో। జిదిసి యినుము దెచ్చిన యట్లు॥